01ATP25_01ATP25.qxd 25-09-2023 PM 10:47 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 26 సెప్టెంబర్ 2023 పేజీలు : 04

చంద్రబాబు కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం

- ఆమరణ దీక్షకు దిగిన మాజీ మంత్రి పరిటాల సునీత - చంద్రబాబు అరెస్టు, రిమాండ్ పాడిగింపుపై తీవ్ర ఆవేదన

- ఆమరణ దీక్షకు మద్దతు తెలిపిన శ్రీరామ్, సీపీఐ, జనసేన నాయకులు - సంఘీభావం తెలిపిన టీడీపీ సీనియర్ నేత పిజెఆర్

మాజీ మంత్రి పరిటాల సునీతతో దీక్షలో సంఘీభావంగా కూర్చున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

మాట్లాడుతున్న టీడీపీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి

మాట్లాడుతున్న పరిటాల సునీత పక్కన దీక్షకు మద్దతు తెలుపుతున్న ఇతర పార్టీల నేతలు

అనంతపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

చంద్రబాబు అక్రమ అరెస్టు, రిమాండ్ పొడిగింపు తదితర పరిణామాల నేపథ్యంలో మాజీ మంత్రి పరిటాల సునీత ఆమరణ దీక్ష చేపట్టారు. అనంతపురం రూరల్ పరిధిలోని జొన్న ఐరన్ మార్ట్ వద్ద టీడీపీ నేతలు చేస్తున్న రిలే దీక్షల్లో ఆమెపాల్గొన్నారు. అదే వేదికగా తాను ఆమరణ దీక్షకు దిగుతున్నట్టు ప్రకటించారు. ఇప్పటి నుంచి చంద్రబాబు బయటకు వచ్చే వరకు తన దీక్ష ఆగదని స్పష్టం చేశారు. పరిటాల సునీత చేపట్టిన దీక్షకు కొన్ని గంటల్లోనే పెద్ద ఎత్తున మద్దతు లభించింది. టీడీపీ శ్రేణులతోపాటు జనసేన, సిపిఐ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సంఘీభావం తెలిపారు. మరోవైపు ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ కూడా సునీతకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు అరెస్టు ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపేనన్నారు. ఆయన ఏ తప్పు చేయలేదన్నారు. అందుకే ఆయన బెయిల్‌పై కాకుండా క్వాష్ పిటీషన్ వేసి న్యాయపోరాటం చేస్తున్నారన్నారు.

శాంతియుత దీక్షలకు భగ్నం చేయవద్దు.. పరిటాల పరిటాల శ్రీరామ్, సిపిఐ, జనసేన నాయకులు :

చంద్రబాబు కోసం ప్రతి తెలుగుదేశం కార్యకర్త రోడ్డెక్కి పోరాడుతున్నారని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు లాంటి వ్యక్తులు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఆమరణ దీక్షలు చేస్తున్నారంటే, అది చంద్రబాబుపై వారికున్న గౌరవం అన్నారు. చంద్రబాబు తప్పు చేయలేదు కాబట్టే మేమంతా పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పోరాటం ఆయన బయటకు వచ్చే వరకు కొనసాగుతుందన్నారు. మరోవైపు సిపిఐ, జనసేన నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వఆనికి ఎవరు వ్యతిరేకంగామాట్లాడినా అరెస్టులు, కేసులు ద్వారా ప్రభుత్వం అణచివేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టు కూడా ఇందులో భాగమేనన్నారు. ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తానంటే. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అందుకే తెలుగుదేశం పార్టీతో కలసి పోరాటం చేస్తున్నట్లు వారు తెలిపారు.

పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తేదేపా ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆమరణ నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ గుంతకల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. సైకో సీఎం జగన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో ఏమి అభివృద్ధి చేశారన్నారు. జగన్‌పాలన అంతా మొత్తం టిడిపి వారిపై అక్రమ కేసులు పెట్టడానికే సరిపోయిందన్నారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామని చెప్పిన జగన్‌రెడ్డి ఇంత వరకు ప్రత్యేక హోదా ఊసే ఎత్తలేదన్నారు. పరిశ్రమలు లేక ఉద్యోగాలు లేవన్నారు. నారా చంద్రబాబునాయుడు హయాంలో కియా ఫ్యాక్టరీ తెచ్చి వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. అభివృద్ధి వైపు బాబు అడుగులేశారన్నారు. నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. బాబు చేసిన తప్పేంటి అంటే ఇంతవరకు ఆధారాలు చూపించలేదన్నారు. జగన్‌పోలీసులకు సిఐడి అధికారులను చేతిలో పెట్టుకుని బాబుపై అక్రమ కేసులు పెడుతున్నారన్నాను. జగన్‌రెడ్డి షర్మిల పాదయాత్రలు చేసినప్పుడు బాబు పోలీసులచే రక్షణ కల్పించారన్నారు. అక్రమ ఇసుక రవాణా, భూదందాలు మద్యం మాఫజయా ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఎక్కువయ్యాయన్నారు. పేద వారు ఇల్లు కట్టుకోవాలంటే ఇసుక కూడా దొరకలేని దుస్థితి జగన్ కల్పించారన్నారు. బాబు కోసం పరిటాల సునీత ఆమరణనిరాహార దీక్ష చేయడం ఇక్కడకి వచిచన మహిళలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ బాబుకి తోడుగా బాబుతో నేను అంటూ రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా దీక్షలు, నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 144 సెక్షన్‌పెట్టి ఎక్కడే గాని నిరసన తెలుపకూడదని ఉద్దేశ్యంతో 144 సెక్షన్ పెట్టారన్నారు. మర్డర్లు చేశారా, రౌడీ ఇజం చేశారా ఎందుకు 144 సెక్షన్ పెట్టారన్నారు. కేవలం బాబుకి సంఘీభావం ఎవరు తెలపకూడదని ఉద్దేశ్యంతోనే 144 సెక్షన్ పెట్టారన్నారు. ఎన్ని కేసులు పెట్టినా బాబు కోసం చేసే పోరాటం ఆగదన్నారు. ఉద్యమాలు ఆపే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగపాల్‌నాయుడు, ఆదిరెడ్డి, రామాంజి, రామాంజినేయులురెడ్డి, మున్నా, బాషా, చాంద్‌బాషా, నబిరసూల్, నరేంద్ర, హరినాథ్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం..స్పందన అర్జీలను పకడ్బంధీగా పరిశీలన చేసి పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి, అధికారులు

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలు పకడ్బందీగా పరిశీలించి నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఒ గాయత్రిదేవి, ఆర్డీఒ మధుసూదన్, డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, ఆన్సెట్ సిఇఒ కేశవనాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 417 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలకు పరిష్కారం చూపించడంలో ఎట్టి పరిస్థితుల్లోను నాణ్యత తగ్గరాదన్నారు. ఏ అర్జీ వచ్చినా పరిష్కరించి క్లోజ్ చేసే ముందు పరిశీలన చేయాలన్నారు. కొంత మంది పంచాయతీ సెక్రటరీలు, విఆర్ఆర్‌లు అర్జీలకు సంబంధించిన ఎండార్స్‌మెంట్ తెల్లకాగితం మీద ఇస్తున్నారని, ఈ విషయమై అర్జీలకు ఎండార్స్‌మెంట్ ఇచ్చే ముందు ఎంపిడిఒలు పరిశీలించాలన్నారు. జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్జీలకు ఇచ్చిన ఎండార్స్‌మెంట్ అప్‌లోడ్‌పై ప్రభుత్వ టీంలు ఆడిటింగ్ చేస్తున్నాయని, అర్జీలకు నాణ్యత కలిగిన ఎండార్స్‌మెంట్ ఇవ్వాలన్నారు. జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమంలో రెవెన్యూ, అగ్రికల్చర్, ఏపిఎస్‌పిడిసిఎల్, సర్వే, తదితర శాఖలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని, నాణ్యతగా అర్జీలను పరిష్కరించడంపై ఆయా శాఖల అధికారులు దృష్టి పెట్టాలన్నారు. పలువురు అర్జీదారులు తమకు తెలియకుండా సమస్య పరిష్కారం అయిందని పిటిషన్ క్లోజ్ చేస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నారని, అర్జీదారులతో మాట్లాడి వారు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించి ఎండార్స్‌మెంట్ అనేది జా గ్రత్తగా ఇవ్వాలన్నారు. స్పందన గ్రీవెన్స్‌కు సంబంధించి డిజిటల్ అసిస్టెంట్ లాగిన్‌లో పెండింగ్ వున్న ఈకెవైసి ప్రక్రియను ప్రత్యేక డ్రైవ్ పెట్టి చేయించాలన్నారు. గ్రీవెన్స్‌లను గడువు తీరకముందే పరిష్కరించాలన్నారు. గ్రీవెన్స్ బియాండ్ ఎస్ఎల్ఏలోకి రాకుండా చూసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ ప్రశాంత్‌కుమార్, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డిపిఒ ప్రభాకర్‌రావు, ఇన్‌చార్జ్ డిఇఒ నాగరాజు, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, పశుసంవర్థకశాఖ జెడి సుబ్రమణ్యం, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, డిటిడబ్ల్యుఒ అన్నాదొర, డిఎల్‌డిఒ ఓబులమ్మ, మెప్మా పిడి విజయలక్ష్మి, ఫిషరీస్ డిడి శాంతి, బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రమణ్యం, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాష, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, వికలాంగుల సంక్షేమశాఖ ఎడి రసూల్, ఏఒ శ్రీధర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు బాలాజీ, పుణ్యవతి, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రూప్లానాయక్, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారుడితో మాట్లాడి నాణ్యమైన పరిష్కారం చూపండి

-ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి

జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అవసరమైతే అర్జీదారుడితో నేరుగా మాట్లాడి,రీ ఓపెన్ పిటిషన్ ఏది వచ్చినా ఉన్నతాధికారులతో విచారణ చేయించి పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నందు జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లాకలెక్టర్‌తో పాటు డిఆర్ఒ కొండయ్య, పుట్టపర్తి ఆర్‌డిఒ భాగ్యరేఖ, డిఎల్‌డిఒ శివారెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిపిఒ విజయ్‌కుమార్‌లు పాల్గొని జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 280 వినతులు స్వీకరించారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలో కూడా స్పందన గ్రీవెన్స్‌లు ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయని, బియాండ్ ఎస్ఎల్ఎలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ వార్డు సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణ పనుల అక్టోర్‌బర్ 30కల్లా పూర్తి చేసి సంబంధిత శాఖలకు అందజేయాలని ఎంపిడిఒలను, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. ప్రతి మండలానికి వారానికి నిర్దేశించిన లక్ష్యాలను ఆ వారంలోగా పూర్తి చేయాలని ఎంపిడిఒలను, ఇంజనీర్లను ఆదేశించారు. ఇప్పటి వరకు నిర్మించిన భవనాల నిర్మాణాలకు నిధులు పెండింగ్ లేకుండా చూడాలని, 5 రోజులలో బిల్స్ ఆన్‌లైన్ అప్‌డేట్ చేసి క్లియర్‌చేయాలన్నారు. 833 భవనాలలో ఇప్పటికే 466 భవనాలకు వివిధ దశలలో నిర్మాణ పనులు జరుగుతున్నాయని, 367 భవనాలను పూర్తి చేసి సంబంధిత శాఖల అధికారులకు అప్పగించడం జరిగిందనిన్నారు. నిర్దేశిత ప్రాధాన్యత కార్యక్రమాల ప్రగతిలో పర్యవేక్షణ లోపం లేకుండా ఎంపిడిఒలు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్‌సూచించారు.

27న బుక్కపట్నంలో జగనన్నకు చెబుదాం....

బుక్కపట్నం మండల కేంద్రంలో రైతు భరోసా కేంద్రం కార్యాలయ ఆవరణంలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆరుణ్‌బాబు తెలిపారు. ఉదయం 10 గంటల ఈ కార్యక్రమం ప్రారంభమౌతుందని, జిల్లా కలెక్టర్‌తో పాటు, ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, హాజరవుతారని, మండల, డివిజన్ స్థాయి అధికారులు హాజరు కానుండడంతో ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. స్వచ్ఛహిత సేవ 2023 కార్యక్రమంను జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలని, ముఖ్యంగా స్వచ్ఛభారత్ మిషన్ దిశగా కమ్యునిటీ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 1న శ్రమదాన్ చేపట్టి సంపూర్ణ స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యతను విస్తృత ప్రచారంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో అధికారులందరూ జయప్రదం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని విధి విధానాలను జిల్లా పంచాయతీ అధికారి ద్వారా తెలియజేయడం జరుగతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, పిఆర్ఎస్ఇ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఎంహెచ్ఒ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, డిసిఒ కృష్ణానాయక్, జిల్లా పరిశ్రమల అధికారి చాంద్‌బాషా, చేనేత జౌళి శాఖ ఎడి రమేష్, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం

- ఉద్యోగుల సంక్షేమానికి సహకారం అందిస్తున్నాం - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

కేక్ కటి చేస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశిస్సులతో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల సహకారంతో రెండేళ్లలో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నామని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జడ్పి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా సోమవారం క్యాంపు కార్యాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన కేక్‌ను జడ్పి కార్యాలయంలో కార్యలయ సిబ్బంది ఏర్పాటు చేసిన కేక్‌ను జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ కట్ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది రెండుళ్లు పూర్తి చేసిన సందర్భంగా సిబ్బంది జడ్పి చైర్మన్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేసి అభివృద్ధికి పాటుపడుతున్నామని పేర్కొన్నారు. అభివృద్ధితోపాటు జిల్లా పరిషత్ ఉద్యోగుల అభ్యున్నతికి కూడా కృషి చేసుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. అందులోభాగంగా 43 మందికి కారుణ్య నియామకాలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. అదే విధంగా ఆఫీస్ సబార్డినేటర్లకు జూనియర్ అసిస్టెంట్లుగా, జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా, సీనియర్ అసిస్టెంట్లకు ఏఓలుగాను, ఏఒ, ఈఓఆర్డిలకు ఎంపిడిఓలుగా తమ పాలకవర్గ హయాంలో పదోన్నతులు కల్పించడం ఆనందంగా ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రమోషన్లకు నోచుకోని ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామన్న సంతృప్తి తమకు ఇచ్చిందన్నారు. దీంతోపాటు జిల్లా అభివృద్ధికై కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేయడం జరిగిందని, ప్రదానంగా తాగునీటి అవసరాలు గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ఈ నిధులో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ప్రతి మండల కేంద్రంలో శుద్ధజల నీటి ప్లాంట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలోని జడ్పిటిసిల సహకారంతో మరింతగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ఆమె తెలిపారు. రెండేళ్ల తమ పాలనలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో ఇదే సహకారాన్ని అందించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

జగన్ చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయం

- చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారు - అంతిమంగా న్యాయమే గెలుస్తుంది

- సిఐడి నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదు - ఇచ్చిన హమీలను తుంగలో తొక్కిన సైకో జగన్

మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కందికుంట, టిడిపి శ్రేణులు, సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట

కదిరి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో సైకో జగన్ చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయం అని తెలుగుదేశం పార్టీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. చంద్రబాబుకు మేము సైతం కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి కందికుంట వెంకటప్రసాద్ 16వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయ కక్ష్యలో కుట్రపన్ని ఏమాత్రం సాక్ష్యాలు లేనటువంటి అవినీతి కేసును అంటకడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసిన విధానం తప్పుపడుతూ 16వ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన విధానం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని దుయ్యబట్టారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారు రోడ్డుపైకి వచ్చి చంద్రబాబుకు మద్దతుగా విడుదల చేయాలని నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు, సంఘాలు జగన్‌వైఖరిని ఎండగడుతూ చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా 2.13 లక్షల మంది యువతకు నైపుణ్య తర్ఫీదు అందించి ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. పలు రాష్ట్రాల్లో కార్పోరేషన్ ద్వారా శిక్షణ పొందిన యువత ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తుచేశారు. కార్పోరేషన్‌లో 90 శాతం సిమెన్స్ కంపెనీ 10 శాతం రా ష్ట్ర ప్రభుత్వం వాటాగా నిధులు కేటాయించిందని ప్రభుత్వం కేటాయించిన 10 శాతంలో అవినీతి జరిగిందని అడ్డగోలుగా ఆరోపణలు చేస్తూ అక్రమంగా చంద్రబాబును అరెస్ట్ చేశారని ఆరోపించారు. న్యాయస్థానాలపై తమకు విశ్వాసం ఉందని అంతిమవిజయం తమదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. నిరాధారమైన అరోపణలు చేస్తూ బెల్ కంపెనీ ద్వారా చంద్రబాబు, లోకేష్‌లకు డబ్బులు చేరాయని సిఐడి వ్యవస్థ ఆరోపించడం తగదన్నారు. ప్రజలను మభ్యపెట్టడానికి అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శలు గుపి ంచారు. వైకాపా సర్కార్ నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఎన్నికల సమయంలో హమీలు ఇచ్చి తుంగలో తొక్కిన జగన్ దానిని వ్యాపారంగా భావించి అక్రమాలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. ఎన్నికల సమయంలో మధ్యపాన నిషేదం చేస్తామని ప్రగల్భాలు పలికిన జగన్ ఎందుకు హమీని విస్మరించారో ప్రజలకు తెలపాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి, సోమపాళ్యం నాగభూషణం, తనకల్లు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కావాలంటూ

బికె ఆధ్వర్యంలో పాదయాత్ర

- జగన్‌కు దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలి

- పాదయాత్రలో పెనుకొండ టీడీపీ ఇన్‌చార్జ్ బికె.పార్థసారథి

గుడిపల్లి నుంచి పాదయాత్ర టీడీపీ శ్రేణులు

సోమందేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పెనుకొండ టీడీపీ ఇన్‌చార్జ్ బికె.పార్థసారథి ఆధ్వర్యంలో సోమవారం గుడిపల్లి గ్రామం నుంచి సోమందేపల్లి పెద్దమ్మగుడి వరకు ఆ పార్టీ శ్రేణులు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ బికె.పార్థసారథి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం గుడిపల్లి సజ్జగంట రంగనాథస్వామి ఆలయం నుంచి సోమందేవపల్లి పెద్దమ్మగుడి వరకు భారీ ఎత్తున టీడీపీ శ్రేణులు తరలిరాగా పాదయాత్ర చేపట్టారు. తొలుత గుడిపల్లి గ్రామంలో సజ్జగంట రంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి చంద్రబాబునాయుడు త్వరగా బయటికి రావాలని ప్రార్థనలు చేపట్టారు. అనంతరం అక్కడి నుంచి సుమారు 5 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి సోమందేపల్లి పెద్దమ్మ గుడి వరకు భారీ ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం పెద్దమ్మ

మిగతా 4లో...

చంద్రబాబు విడుదల కావాలని టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కంబదూరు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త: స్కిల్ స్కాం పేరుతో అరెస్ట్ అయిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకి భగవంతుడి కరుణ కటాక్షాలు ఉండాలని కంబదూరు మండల కేంద్రంలోని మల్లేశ్వర స్వామి ఆలయంలో టిడిపి మాజి ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి,టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం చంద్రబాబు త్వరగా విడుతల కావాలని దేవున్ని కోరుకుంటూ ఆలయంలో 101 కొబ్బరి కాయలు కొట్టారు.ఈ సందర్భంగా మాజి ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు కక్షపూరితమైనదనీ అన్నారు.టిడిపి పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఆధికార వైసిపి పార్టీ ఆక్రమ అరెస్టులు చేయిస్తుందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మారుతి చౌదరి,కన్వీనర్ శివన్న,సీనియర్ నాయకులు మల్లికార్జున,మున్నిపల్ చైర్మన్ వైవి రమేస్,మాజి ఎంపిపి లక్ష్మినారాయణ,మాజి సర్పంచ్ శ్రీరాములు,గుద్దేళ్ళ హరి పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

శెట్టూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మృతురాలిని పరిశీలిస్తున్న పోలీసులు

కూడేరు మండలం, కలగల్ల గ్రామంకు చెందిన నల్ల పోతుల భవాని(26) అను ఆమె తన భర్త రాముతో కలిసి సంతానం కోసం ఆకు తాగడానికి అని తన స్వగ్రామం నుంచి కర్ణాటక రాష్ట్రం, తిప్పారెడ్డిపల్లి గ్రామానికి పోయి అక్కడ ఆకు ఇవ్వకపోవడతంతో తిరిగి తన స్వగ్రామానికి బయల్దేరి పోగా శెట్టూరు గ్రామంలో భవాని, తన భర్త ఇద్దరూ కలిసి భోజనం చేసి తర్వాత తన చాతిలో నొప్పి రావడంతో వెంటనే భవానీని తన భర్త రాము 108 అంబులెన్స్‌లో కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొనిపోగా అక్కడ డ్యూటీ డాక్టర్ పరీక్షించి అప్పటికే భవాని చనిపోయినదని చెప్పినాడు. దీనిపై మృతురాలి తండ్రి అనుమానం వ్యక్తం చేయడంతో మృతురాలి తండ్రి అయిన గుజ్జల వెంకటేషులు ఫిర్యాదు మేరకు శెట్టూరు ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడమైంది.

చంద్రబాబునాయుడుని వెంటనే విడుదల చేయాలి

శెట్టూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

తెలుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడ్ను అక్రమంగా అరెస్టు చేసి మానసిక క్షోభకు గురించేస్తున్నారు. అని టీడీపీ శెట్టూరు మండల శాఖ మండిపడింది. చంద్ర బాబు అక్రమ అరెస్టుకు నీరసనగా కళ్యాదుర్గం టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు సూచన మేరకు 13వ రోజు శెట్టూరు మండల కేంద్రంలో మేము సైతం. బాబు కోసం కార్యక్రమంలో సంతకాలు సేకరణ కార్యక్రం శెట్టూరు మండల టీడీపీ నాయకులు. కార్యకర్తలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ టీర్ తిప్పేస్వామి ప్రధాన కార్యదర్శి ఆదిశేషు మాజీ బిసి సెల్ అధ్యక్షులు నగేష్ యాదవ్. మాజీ కన్వీనర్ రంగనాథ శెట్టి మాజీ ఎంపిటిసి నాగరాజు, రసీద్‌ఖాన్, వైటి తిప్పామయ్య, చాటకులరాము, బూత్ కన్వీనర్ సజ్జు, మోహన్, రామాంజిప్ప, చంద్రశేఖర్‌శెట్టి, గ్రామకమిటీ అధ్యక్షులు ఆనంద్, బసంపల్లి వన్నూర్‌రెడ్డి, నారాయణ, మెంబర్ రామప్ప, లింగదీర్లపల్లి నీలాంజి, మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

వికలాంగుల కమ్యూనిటీ భవన స్థలంను పరిశీలించిన ఆర్‌డీటి

స్థలంను పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త,

మండల కేంద్రంలోని షాదిమహాల్ పక్కన బాలాజి వికలాంగుల సమైఖ్య కమ్యూనిటీ భవనంకోసం ప్రభుత్వం ఇచ్చిన స్థలంను అర్‌డీటి సంస్థ డైరెక్టర్ ఫీల్డ్‌ప్రోగ్రామ్స్ రఫిక్,మయాలిన్ అర్కిటెక్ట్,దయానా ఫండ్‌మెబలైజర్,బాలాజి ప్రాజెక్ట్ మేనేజర్,క్రిష్ణయ్య సెక్టర్‌టీం లీడర్ అధికారులు సోమవారం స్థలంను పరిశీలించారు.కమ్యూనిటీ భవన నిర్మాణంకోసం మంజూరుకు ప్రపోజల్ పంపుతామని అన్నారు.

హార్టికల్చర్ రైతులకు సకాలంలో బిల్లులు చేయండి ఏపీడి రమేష్‌నాయక్

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త,

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడి

అర్టికల్చర్ రైతులకు సకాలంలో బిల్లులు చేయాలని ఉపాది సిబ్బందికి ఏపీడి రమేష్‌నాయక్ తెలిపారు.మండల కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయంలో ఉపాది సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించిన ఏపిడి ఉపాదిహామి ద్వారా రైతులకు మండ్లతోటల పెంపకంపై అవగాహన కల్పించి సకాలంలో మెక్కలు నాటుకొన్న రైతులకు బిల్లులు అప్‌లోడ్ చేయాలని అన్నారు.అవెన్యూ,కూలీలకు ఉపాది కల్పించడంలో అలత్వం వహించకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ అవినాష్,ఈసి జయప్రకాష్,టెక్నిక్ అసిస్టెంట్‌లు పండరీష్, మంజునాథ, లావణ్య,వన్నూరుస్వామి పాల్గొన్నారు.

నేను సైతం బాబు కోసం సంతకాల సేకరణ

సంతకాల సేకరణ దృశ్యం

కంబదూరు, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త: మాజి సిఎం,టిడిపి జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నేను సైతం-బాబు కోసం అనే కార్యక్రమంలో భాగంగా కంబదూరు మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం ఆసుపత్ర అభివృద్ధి కమిటీ మాజి చైర్మన్ సురేంద్ర ఆధ్వర్యంలో సంతకాలు చేసి మద్దతు పలికారు.ఈ కార్యక్రమంలో డాబా నాగరాజు,రాము తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాన్ని తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

మధ్యం దుకాణం తనిఖీ దృశ్యం

కంబదూరు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త: మండలం కేంద్రంలోని ప్రభుత్వ మద్యం దుకాణాన్ని సోమవారం చిత్తూరు విజిలెన్స్ సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ చేశారు.దుకాణంలో మద్యం అమ్మకాలు,వాటి నిల్వలకు సంబంధించిన వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం అన్ లైన్ డేటాను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే మద్యాన్ని అమ్మాలని సూచించారు.చట్టవిరుద్ధంగా అమ్మకాలు చెపట్టితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సంతకాల సేకరణ

సంతకాలు చేస్తున్న తెదేపా నాయకులు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త,

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో తెదేపా నాయకులు కేశవరెడ్డి,బుడిమేపల్లి మాజి ఎంపిటీసి నాగరాజు,కురుగొండ,మురళి,శివప్ప,శివారెడ్డి తదితరులు మండల కేంద్రంలోని సర్కిల్‌లో సంతకాల సేకరణ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చంద్రబాబుపైవున్న సానుభూతిని సంతకాలతో నిరూపించాలని ప్రజలకు తెలిపారు.

ఎండిన వేరుశనగను పరిశీలిస్తున్న ఏఓ సరిత

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త,

వార్త ప్రభావం

వేరుశనగను పరిశీలిస్తున్న ఏఓ

ఎండుతున్న వేరుశనగ రెండునెలలుగా చినుకు జాడేది అన్న వార్త శీర్షికకు స్పందించిన అగ్రికల్చర్ అధికారిణి సోమవారం ఎండిన వేరుశనగను పరిశీ లించి రైతులను అడిగితెలు సుకొన్నారు. రెండునెలలు గా వర్షాలు పడని కారణంగా వేరుశనగ ఎండుతున్నట్టు అధికారికి రైతులు వివరించారు ఖరీఫ్‌లో మండల వ్యాప్తంగా నమోదైన వర్షాన్ని అడిగితెలుసుకొని ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్తానని రైతులకు చెప్పారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని తమ్మినాయనపల్లి గ్రామలో రైతులు గంగప్ప, నంజిరెడ్డి, శివకుమార్, పద్మావతి, ఆదిలక్ష్మమ్మ, నాగరాజు, హరీష్, నరసప్ప, నారాయణప్ప, పద్మావతమ్మలు దాదాపు 60 ఏళ్లగా సాగు చేస్తున్నటువంటి 310-1 నే అసైన్మెంట్ భూమిని లలేపల్లికి చెందిన ఓ వ్యక్తి పేరు మీద 1బి రావడంతో పలుమార్లు తహశీల్దార్ చుట్టూ తిరిగి అర్జీలు ఇచ్చినా అధికారులు పట్టించుకోకపోవడంతో చిలమత్తూరు జనసేన పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లడంతో రైతులతో కలిసి సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా చేసుకున్న పాసుపుస్తకాలను వెంటనే రద్దు చేసి సాగు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే స్థానిక తహశీల్దార్ నాగరాజు స్పందించి ఖచ్చితంగా మీరు న్యాయం చేస్తామని ఈ విషయంపై సబ్ కలెక్టర్ కార్యాలయానికి పంపించడం జరిగిందని అక్కడి నుండి ఆడర్స్ రాగానే 1బిను తొలగించి మీకు న్యాయం చేస్తామని తహశీల్దార్ రైతులకు హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిన్న ప్రవీణ్, జిల్లా కార్యదర్శి ఎవి రమణ, నాయకులు జయచంద్ర, బాబజాన్, ధర్మేంద్ర, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

రహదారి దురాక్రమణ

లేపాక్షి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని పులమతి సడ్లపల్లి గ్రామంలో ఓ వ్యక్తి ప్రహరీగోడ నిర్మించినట్లు అదే గ్రామానికి చెందిన నీరుగంటి బాబు, మీరుగంటి సోమశేఖర్, దాసరి నాగరాజు, దాసరి రామలక్ష్మమ్మలు తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి.సడ్లపల్లి గ్రామంలో పోరంబోకు స్థలంలో సిద్ధప్ప అనే వ్యక్తి తమ ఇళ్లకు వెళ్లే రహదారికి అడ్డంగా ప్రహరీగోడ కట్టేందుకు ప్రయత్నించడం జరిగిందన్నారు. వెంటనే తాము ఆ స్థలాన్ని సర్వే చేయించడం జరిగిందన్నారు. ప్రహరీగోడ కట్టిన ప్రదేశం సిద్ధపకు సంబంధం లేనిదిగా సర్వేయర్లు కొలతలు వేసి చెప్పారన్నారు. పోలీసులు, గ్రామ పెద్దలు కూడా ఆ స్థలంలో ప్రహరీగోడ కట్టకూడదని నిర్ణయించారన్నారు. అయితే సిద్దప్ప రాత్రికి రాత్రి ప్రహరీగోడ నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రహరీని దౌర్జన్యంగా నిర్మించారని వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు బాధితులు వినతిపత్రం అందచేశారు.

రోడ్డుకు అడ్డుగా నిర్మించిన గోడ

మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్ సభ ఆమోదం, ఓ చారిత్రాత్మక ఘట్టం

మాట్లాడుతున్న నేతలు

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్ సభ ఆమోదం, ఓ చారిత్రాత్మక ఘట్టం, దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి, మదర్ థెరిస్సా మహిళా సంఘం అధ్యక్షులు చల్లా సెలిన చౌదరి భారత పార్లమెంట్‌లో మూడు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం నోచుకోని పరిస్థితి అలాంటిది ఈ బిల్లు ఉభయ సభల్లో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం పొందడం చారిత్రాత్మకమని మహిళా సాధికారతను నిజం చేసే ఈ బిల్లు ఆమోదం అని కళ్యాణదుర్గం మండలం ఎం.కొండాపురం గ్రామంలో , తాండలో జరిగిన సమావేశాల్లో, సెలిన చౌదరి, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్‌చౌదరిలు ప్రసంగిస్తూ ఇది ఓ సువర్ణ అధ్యాయమని వచ్చే ఎన్నికల్లోనే రిజర్వేషన్ వర్తించేలా చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మహిళలు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో టీచర్స్ విద్యుల్లత, వినయ, ప్రెస్కిల్లా, అంగన్వాడీ టీచర్ లక్ష్మిభాయ్, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి, సర్పంచు లాల్ కృష్ణ, స్టోర్ డీలర్ వెంకటేష్, వినియోగదారుల సంఘ కళ్యాణదుర్గం అధ్యక్షులురోజ్లీ రాజేష్, పాస్టర్స్ ఆనంద్, ఓబధ్య జాన్ రాజ్, జ్యోతినివేదిత చౌదరి తదితరులు వందలాది మంది పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడుకి నిరసనగా టీడీపీ నేతలు

నిరసన తెలియజేస్తున్న టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

పావగడ పట్టణంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం సిని నటుడు బాలకృష్ణ, పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు చేపట్టిన నిరసన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబునాయుడుని వెంటనే విడుదల చేయాలి

మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

బెలుగుప్ప, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ.. అక్రమంగా అరెస్టు చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని వెంటనే విడుదల చేయాలని టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పెద్ద తిప్పయ్యలు డిమాండ్ చేశారు. ఏ కేసు లేకుండా సిఐడి సంబంధిత అధికారులు స్కిల్‌స్కాం అంటూ చంద్రబాబునాయుడుని హింసిస్తున్నారని, నిన్నటి రోజు జరిగిన ప్రమాణ స్వీకారానికి వచ్చిన విశ్వేశ్వర్‌రెడ్డి పచ్చి అపద్దాలతో కాలం గడుపుతూ ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశశ్‌ను పదేపదే విమర్శిస్తున్నారే తప్పా రాబోయే 2024 ఎన్నికల్లో గెలిచే సత్తా ఉంటే విమర్శించరాదని మండలంలో గడపగడపకు వైఎస్ఆర్‌సిపికి వస్తున్న జనాన్ని చూస్తే ప్రజల నుంచి స్పందన లేదని అర్థం అవుతోందన్నారు. అందులోభాగంగా పయ్యావుల కేశవ్ వాలెంటరీ వ్యవస్థను బానిస బ్రతుకు అంటూ హేలన చేసినప్పుడు, ఈ విశ్వశ్వర్‌రెడ్డి రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నాడని, వాలెంటీర్లకు తెలియజేస్తూ ఓటమి భయంతో విశ్వేశ్వరరెడ్డికి పట్టుకుందని తెలిపారు. అనంతరం రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని ఎవరు అడ్డుకోలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రసాద్, రాధాకృష్ణ, సర్పంచులు రాము, వెంకటనాయుడు, తిప్పేస్వామి, ఎరిస్వామి చౌదరి, రాధకృష్ణ, త్రివేదినాయుడు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేరా మట్టి.. మేరా దేశ్ కార్యక్రమం

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

బెలుగుప్ప, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మేరామట్టి, మేరా దేశ్ అన్ననినాదాలతో ర్యాలీ నిర్వహించి తర్వాత మట్టితో కలిశం చేసి స్వాతంత్ర్య సమరయోధుల గురించి విధ్యార్థులకు తెలియజేసి భారతదేశ విశిష్టతను కూడా విద్యార్థులకు తెలియజేశారు. అందులో భాగంగా చిన్న మొక్కలు మట్టి కలిశంగురించి విద్యార్థులకు సూచనలు సలహాలు అందించారు. ఈకార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, డ్రిల్ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి

- తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి

తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి

గుడిబండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగళవారం జరిగే పాదయాత్రను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్దయర్శి డా.శ్రీనివాసమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జంబులబండ గ్రామంలోని శివాలయం వద్ద నుంచి గుడిబండ వీరభద్రస్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేపట్టామని కావున మండలంలోని తేదేపా శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఇంటి స్థలాలు ఇస్తామని మాట తప్పారు

- సర్వేనెంబర్ 805లో ఇంటి స్థలాలు ఇవ్వాలి
- యదాతథంగా భూస్వాధీన పోరాటయాత్ర
- సిపిఎం కార్యదర్శివర్గసభ్యులు ఈఎస్ వెంకటేష్

నిరసన తెలుపుతున్న దృశ్యం

చిలమత్తూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

ఈ నెల 21వతేదీలోపు ఇంటి పట్టాలు ఇస్తామని గత పది రోజుల క్రితం భూ స్వాధీనం పోరాటాన్ని విరమించాలని కోరిన తహశీల్దార్ నాగరాజు 25వతేదీ వచ్చినా ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం కనీసం పట్టించుకోవడం పేద ప్రజల పట్ల వారికున్న చిత్తశుద్ధిని వ్యక్తం చేస్తుందని ఇచ్చిన మాటను అధికారులు నిలబెట్టుకోలేకపోయారు కాబట్టి భూ స్వాధీన పోరాటయాత్రను కొనసాగిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఈఎస్ వెంకటేష్ అన్నారు. నివాసయోగ్యమైన ప్రదేశాన్ని చూపలేక పోయారు. నమ్మబలికి ఇంటి పట్టాలు ఇవ్వలేక పోయారు కావునా ఎక్కడైతే (కోడూరు పొలం 805) అక్కడే ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత పది రోజుల క్రితం భూ స్వాధీన పోరాటం వద్దకు వచ్చిన పోలీసులు, రెవెన్యూ అధికారులు ఇంటి స్థలాలు చూపి ఈ నెల 21వతేదీలోపు పట్టాలు పంపిణీ చేస్తామని మీడియా సాక్షిగా హామి ఇచ్చి నమ్మబలకడంతో ఉద్యమానికి తాత్కాలిక విరామం ఇవ్వాడం జరిగిందన్నారు. గత పది రోజుల క్రితమే అనేక అక్రమ నిర్బంధాలను ఎదిరించి పోరాటం చేశారన్నారు. ఇంటి స్థలాలు ఇచ్చే వరకు ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ప్రభుత్వం పేదలను గుర్తించి ఇంటి స్థలాలు మంజూరు చేసి వివాదాస్పద ప్రాంతంలో ఇంటి స్థలాలు కేటాయించి మూడు ఏళ్లగా కాలక్షేపం చేయడం తగదన్నారు. లబ్దిదారులుగా గుర్తించిన వారికి మొదటి సారి ఎక్కడైతే ఇంటి స్థలాలు కేటాయించారో, ఎక్కడైతే నివాసయోగ్యమైన ప్రదేశమో అక్కడే ఇంటి స్థలాల కోసం గుడిసెలు వేసుకున్నారన్నారు. విలువైన ప్రదేశం కనుక ఇవ్వలేమని అధికారులు చెప్పడం పేదలను వివక్షతతో చూడడమే అవుతుందని అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో వుంటూ రాజ్యాంగాన్ని విస్మరిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పేదలు తమకు తాముగా గుడిసెలు వేసుకున్నారు. అందరూ చీటీలు వేసుకుని ఇంటి స్థలాల ప్లాట్ల నెంబర్లు గుర్తించుకున్నారన్నారు. ఆ ప్రదేశంలో పునాదులు వేసుకుని శాశ్వత నిర్మాణాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్, సిపిఎం నాయకులు రామచంద్ర, భూ స్వాధీన పోరాట సంఘం నాయకులు హనీఫ్, రహంతుల్లా, ఆనంద్, చంద్ర, చరణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏపి టూరిజంశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

లేపాక్షి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు పరిసరాల పరిశుభ్రతపై ఏపి టూరిజం శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఏపి టూరిజం మేనేజర్ లక్షణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు హాజరై ప్రపంచ పర్యాటక దినోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని ఏపి టూరిజం శాఖ వారు కోరారు.

విద్యార్థికి ఆర్థిక సాయం అందించిన పాఠశాల సిబ్బంది

విరాళాన్ని అందిస్తున్న పాఠశాల సిబ్బంది

గుడిబండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని శ్రీరవీంధ్ర విద్యానికేతన్ పాఠశాలలో చదువుతున్న టి.మనోహర్ ఇటీవల అనారోగ్యం బారినపడి బెంగుళూరులోని రామయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తమవంతు విరాళంగా 12,1470 రూపాయలను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజు మాట్లాడుతూ.. ఇందుకు సహకరించిన శ్రీరవీంద్ర విద్యానికేతన్ పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

నేటి నుండి నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు

కొత్తచెరువు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు పుట్టపర్తి నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్ తెలిపారు. అథ్లెటిక్స్, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్, కోకో, త్రోబాల్, యోగ, సెటిల్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, కబడ్డీలలో విద్యార్థులకు క్రీడా పోటీలు రెండు రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాలబాలికలకు వేరువేరుగా ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అండర్ 14, అండర్ 17 విభాగాలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులై విద్యార్థులు ఈ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

శ్రీసత్యసాయి జిల్లా వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్లు వీరే

శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయిజిల్లా వైఎస్ఆర్‌సిపి కో ఆర్డినేటర్స్ గా జీన్ మహేష్‌బాబు, మారుతీ రెడ్డిలను ఎంపిక చేస్తూ జాతీయ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డిలు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా శ్రీసత్యసాయి జిల్లాలో ఆయా నియోజకవర్గాల్లోని మండలాల కన్వీనర్లను సైతం ఎంపకి చేశారు. వారి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి, పుట్టపర్తిటౌన్, నల్లమాడ, ఓడిచెరువు, అమడగూరు మండలాల కన్వీనర్లుగా నారేపల్లి జగన్మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంగళమ్మచెరువు నర్సారెడ్డి, బీడుపల్లి రంగారెడ్డి, కుల్లాయినాయక్, ఏకిల రాజు, సూర్యనారాయణ రెడ్డిలను ఎంపిక చేశారు. అలాగే హిందూపురం నియోజకవర్గంలో హిందూపురం క్లస్టర్ 1 కన్వీనర్‌గా సి.ఎం.సాదిక్, క్లస్టర్ 2 కన్వీనర్‌గా బెల్లం నరేష్, లేపాక్షి కన్వీనర్‌గా నారాయణ స్వామి, పెనుకొండ నియోజకవర్గంలో గోరంట్ల, పరిగి, పెనుకొండ రూరల్, పెనుకొండ టౌన్, రొద్దం, సోమందేపల్లి కన్వీనర్లుగా లక్ష్మినరసప్ప, బి.కె.

03ATP24_03ATP24.qxd 25-09-2023 PM 10:26 Page 1

పోలీసు స్పందనకు 179 పిటీషన్లు

- జిల్లాలో స్పందనకు ఎస్పీ పెద్దపీట
- గ్రామ సచివాలయల నుంచి పిటీషన్ల స్వీకరణ
- జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

అనంతపురం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లాలో స్పందన కార్యక్రమానికి ఎస్పీ అన్బురాజన్ పెద్ద పీట వేశారు. జిల్లాలోని అన్ని గ్రామ సచివాలయాల నుంచి స్పందన పిటీషన్లను స్వీకరించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలు వ్యక్తిగతంగా ఎదుర్కొంటునన సమస్యలు, బాధలపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఫిర్యాదులు తీసుకున్నారు. దీంతో పాటు యథావిధిగా జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లు, పోలీసు కార్యాలయాల్లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన స్పందనకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విచ్చేసి 179 పిటీషన్లు అందజేశారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఏవైన సమస్యలుయ ఉంటే జిల్లా పోలీసు స్పందన విభాగం 9392926803 నెంబరుకు తెలియజేయాలని కోరారు. ప్రజలకు సైబర్ క్రైం సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని అన్నారు. లేదా టోల్ ఫ్రీ నెంబరు 1930 నెంబరుకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

రాయలసీమ అభివృద్ధికి అడ్డుపడుతున్న చంద్రబాబు, తెలుగుదేశం నేతలు



మాట్లాడుతున్న వైకాపా నాయకులు వై.రాజశేఖర్‌రెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

రాయలసీమ అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్న చంద్రబాబు నాయుడు తెలుగుదేశం నేతలు అనంతపురంలో నిర్వహించిన సమావేశంలో వైఎస్ఆర్‌సిపి ఐటి వింగ్ జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా రాయలసీమ నాలుగు జిల్లాలు చెన్నైకు తాగు సాగు నీటికై ప్రస్తుత ప్రభుత్వ-2020లోనే చేపట్టిన పనులను కోర్టులకు పోయి తెలుగుదేశం నేతలు అడుగడుగునా అడ్డుపడుతున్నారు. అదే తెలంగాణలో ప్రభుత్వంకి ప్రతిపక్షాలు సహకరించి ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటున్నారు. కానీ ఇక్కడ అభివృద్ధికి అడ్డుపడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నిరోధకులుగా తెలుగుదేశం నాయకులు మరారన్నారు. కర్నూల్‌లో ఏర్పాటు చేయ తలపెట్టిన న్యాయ రాజధానిని కూడా తెలుగుదేశం నాయకులు వలస ఆలస్యం అవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి తీరని ద్రోహం చేస్తున్న తెలుగుదేశం నాయకులు రాయలసీమ పై ప్రేమ ఉన్నట్లు ముసలి కన్నీళ్లు కారుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు కాశీరావు, కోటేశ్వరరావు, రాంబాబు, జ్ఞానేశ్వర్ నవీన్, చంద్రశేఖర్, సుంకయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భవ్యశ్రీ మృతి కారకులను ఎన్‌కౌంటర్ చేయాలి

- తన ఇలాఖాలో జరిగితే ఖండించలేని మంత్రి రోజా

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మాట్లాడుతున్న వడ్డెర సంఘం నేతలు

చిత్తూరు జిల్లాలోని పెనుమూరు గ్రామానికి చెందిన వడ్డెర ఆడబిడ్డ భవ్యశ్రీని నలుగురు కామాందులు విచక్షణా రహితంగా హత్య చేశారని, ఆ నింధితులను పోలీసులు అరెస్టు చేసి ప్రజాక్షేత్రంలో ఎన్‌కౌంటర్ చేయాలని వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్డే దళవాయి వెంకటనారాయణ, శ్రీ సత్యసాయిజిల్లా ఉపాధ్యక్షులు వడ్డే సిమెంట్‌పోలన్న, కుంచెపు వెంకటేష్, మహిళా నాయకురాలు దళవాయి రమాదేవిలు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సంఘ కార్యాలయ ఆవరణంలో వారు విలేకర్లతో మాట్లాడారు. వడ్డే భవ్యశ్రీని నలుగురు కామాందులు అతి కిరాతకంగా గుండు గీసి, కనురెప్పలు తొలగించి, ఆమె జుట్టుతోనే ఉరివేసి చంపి, బావిలో పారేశారన్నారు. ఇంతటి దుర్మార్గమైన చర్య మరొకటి ఉండదన్నారు. మహిళలకు రక్షణగా దిశ చట్టం తెచ్చామని, సీఎం జగన్ కంటే ముందు గన్ వస్తుందన్నారు. మరి భవ్యశ్రీ విషయంలో ఏమైందని ప్రశ్నించారు. మంత్రి రోజా ఇలాఖాలోనే ఇంతటి దారుణమైన సంఘటన చోటు చేసుకుంటే, కనీసం ఖండించిన పాపాన పోలేదన్నారు. భవ్యశ్రీ మృతికి కారకులైన నలుగురు నింధితులను ఎన్‌కౌంటర్ చేయాలని, అప్పుడే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని వారు పేర్కొన్నారు.

28న అనంతపద్మనాభ వ్రతం

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

స్థానిక హెచ్ఎల్‌సి కాలనీలో సమర్థ అక్కల్కోట్ మహారాజ్ సేవా సమితి వలిస్వామి ఆశ్రమంలో ఈ నెల 28వతేదీన అనంతపద్మనాభ వ్రతం, కొల్హాపురి మహాలక్ష్మీ అమ్మవారికి గాజుల అలంకరణ నిర్వహిస్తున్నట్లు సమితి సభ్యులు విజయ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం 8గంటలకు కొల్హాపూర్ మహాలక్ష్మీ అమ్మవారికి అభిషేకము, గాజుల అలంకారము, 10 గంటలకు పాండురంగశర్మచే అనంతపద్మనాభ వ్రతము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం మహామంగళహారతి, ప్రసాద వినియోగం జరుగుతుందన్నారు. కావునా భక్తులు అందరూ హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9396411169కు సం ప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

రుద్రాభిషేకం చేస్తున్న పండితులు

ముళ్ళపొదలు తొలగింపు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆదేశాల మేరకు సోమవారం బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని అనంతసాగర్ కాలని,చెరువుకట్ట పై రోడ్డుకు ఇరువు వైపుల వేపుగా పెరిగిన ముళ్ళ పొదలు వాహనదారులకు ఇబ్బంది కరంగా ఉండడంతో వాటిని అమృత్ సరోవర్ కార్యక్రమం ద్వారా తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ప్రాజెక్టు డైరెక్టర్ యన్.వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీపీ సునీత, అనంతపురం క్లస్టర్ సహాయ పథకం సంచాలకులు అనురాధ, వైసిపి నాయకులు బుల్లే నారాయణస్వామి, ఏపివో పోలేరయ్య, జేఇఓ ప్రసాద్, సాంకేతిక సహాయకులు కుళ్ళాయి స్వామి, క్షేత్ర సహాయకులు రవి ప్రసాద్ పాల్గొన్నారు.

ముళ్ళపొదలను పరిశీలిస్తున్న ఎంపీపీ సునీత

బాబు కడిగిన ముత్యంలా బయటకి రావాలని యాగం

- దీక్ష శిబిరం వద్దే యాగం నిర్వహించిన తెలుగు మహిళలు

దీక్ష శిబిరం వద్ధే యాగం నిర్వహిస్తున్న తెలుగు మహిళలు

అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు రావాలని, దేవుడు మంచి ఆరోగ్యం ఇవ్వాలని కోరుతూ తెలుగు మహిళలు సుదర్శన యాగం నిర్వహించారు. సోమవారం అనంతపురం మాజి ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు దీక్ష శిబిరం వద్ద మాజీ కార్పోరెటర్లు బల్లా పల్లవి, విజయశ్రీ రెడ్డి, సరళ, రమాదేవిల ఆధ్వర్యంలో సుదర్శన యాగం నిర్వహించారు. వేద పండితులు గురుదత్త శర్మ, కౌశిక్ శర్మ, ప్రదీప్ శర్మలు యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా బల్లా పల్లవి, విజయశ్రీరెడ్డి, సరళ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని ఆక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపి 13 రోజులు కావస్తోందని, సాక్షాలు లేకపోయినా కేవలం కక్షపూరిత చర్యలతో చేయడం బాధాకరమన్నారు. మచ్చలేని చంద్రుడుగా కడిగిన ముత్యంలా బయటకు రావాలని, ఆయనకు మంచి ఆరోగ్యం ప్రసాదించాలని యాగం నిర్వహించామన్నారు. రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు ఈటె శ్వామిదాస్, శిరోమణి, ఐటిడిసి నాయకులు గౌస్ భాషా, వడ్డే మురళీ, మంజునాథ్, మధుకుమార్, గంగవరం అంజి, రాజేంద్ర కుమార్, జరిపిటి పరుశురాం, ఆశోక్ కుమార్, శీననాయక్, షేక్ఇమ్రాన్, జి. ఆశోక్, రమేష్, అఖిల్‌లు పాల్గొన్నారు.

పలుపురు సంఘీభావం: బాబుగారికి తోడుగా ఒక నియంతపై పోరాటానికి మేము సైతం అని పలువురు టిడిపి శ్రేణులు సంఘీభావం ప్రకటించారు. సీనియర్ నాయకులు తలారి ఆదినారాయణ, సరిపూటి రమణ, సిమెంట్ పోలన్న, నటేష్ చౌదరి, దలవాయి వెంకటనారాయణ, నారాయణస్వామి యాదవ్, రాజారావు. సుధాకర్ యాదవ్, పోతుల లక్ష్మినరసింహులు, బొమ్మినేని శివ, వరంధామ, గోళ్ల సుధాకర్ నాయుడు, కుంచెపు వెంకటేష్, వంకదారు వెంకటకృష్ణ, బాషా, బోయపాటి బాలప్ప, షౌకత్ ఖాన్, డైమండ్ రఫీ, రఫిక్ ఆహమ్మద్, ఉప్పర శీనా, కాచర్ల ఆదినారాయణ, చీరాల నరేష్, చిరోళ్ల రామాం. నేయులు, తెలుగు మహిళలు స్వప్న, సంఘ తేజస్విని, జానకి, వెంకట్ లక్ష్మి, వరలక్ష్మి, షరీన, జానకి ఆయేషా, మనెమ్మ, బుజ్జి, కృష్ణవేణి, అలివేలమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

29న విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో ఈ నెల 29న జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సావిత్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి.వెంకటేష్, ఆంజినేయులు, జెగ్గిలి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి, భాస్కర్, ప్రజా నాట్యమండలి కార్యదర్శి పి.శ్రీనివాసులు, సిఐటియు నాయకులు రామాంజనేయులు ఐద్వా మహిళా సంఘం నాయకురాలు చంద్రిక, రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి ఎం.రామయ్య తదితరులు పాల్గొని మాట్లాడుతూ దళితుల హక్కులు దళితుల ఆత్మగౌరవం, సాగుభూమి, స్మశాన స్థలాలు, ఉపాధి, డప్పు కళాకారుల భద్రత, దళితుల హక్కులు, సామాజిక న్యాయం కోసం వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం ఐక్యంగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టడం జరిగింది. ఈ ఉద్యమంలో దళితులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధే మా లక్ష్యం.. ఎంపీపీ భోగాతి

- రెండేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ఎంపీపీ భోగాతి
- మండల పరిషత్ కార్యాలయంలో ఘనసన్మానం

పామిడి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



ఎంపీపీ భోగాతిని సన్మానించిన ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది

అభివృద్ధే మా లక్ష్యం అని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ళ పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డిని సోమవారం మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజాభ్యున్నతిని ఆకాంక్షిస్తూ వాలంటరీ వ్యవస్థ ద్వార సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పథకాల ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో రాజకీయ జీవితాన్ని ప్రారంభించానని ఈక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి నాకు అదర్శం అన్నారు. ఇప్పటివరకూ మండలంలో అనేక అభివృద్ధి పనులను చేపడుతూ ప్రజాభ్యున్నతికి పాటుపడ్డామని భవిష్యత్తులో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డిని సన్మానించిన వైసీపీ రూరల్ సచివాలయ కన్వీనర్ ఎన్నారై కుమార్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లాల రమణారెడ్డి, ఉపో్ యగులు మాట్లాడుతూ రెండేళ్ళ పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ఎంపీపీ భోగాతి ముళీమోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈకార్య క్రమంలో ఈఓఆర్‌డి శశికళ, వైసీపీ నాయకులు బైపిరెడ్డి, నక్కా ఓబుళేసు, తంబళ్ళపల్లి వెంకట్రామిరెడ్డి, దేవరపల్లి శ్రీనివాసులు, రామగిరితండా బద్రినాయక్, ఎద్దులపల్లి వెంకట్రామిరెడ్డి, ఓబుళాపురం ఓబుళేసు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

కానిస్టేబల్ భార్య దీపికాకు చెక్కును అందిస్తున్న అధికారులు

బుక్కరాయనముద్రం మండల పరిదిలోని జంతులూరు 14వ బెటాలియన్ లో పనిచేస్తూ మరణించిన కానిస్టేబుల్ ఉదయ్‌భాస్కర్ వారి సతీమణి దీపికా కు ఇస్సిడెంటల్ చార్జస్ 25వేల రూపాయల చెక్కును బెటాలియన్ కమాడెంట్ గంగాధరరావు, ఐపియస్ వారి చేతుల మీదుగా వారకి అందించడం జరిగినది. అదేవిదంగా వారికి రావలసిన బెనిఫిట్స్ వచ్చేటట్లు కారుణ్య నియామకం కింద జాబ్ తొందరగా వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ నాగేశ్వరప్ప, ఎఒ నాగభూషణమ్మ, బెటాలియన్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

- నగర మేయర్ మహ్మద్ వసీం

ఇండియన్ స్వచ్ఛత లీగ్-2లో భాగంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

అనంతపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

స్వచ్ఛత ఉద్యమంలోప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని నగర మేయర్ మహ్మద్ వసీం పిలుపునిచ్చారు. స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం అనంతపురం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలో 48, 49వ డివిజన్‌ల పరిధిలో ఇండియన్ స్వచ్ఛత లీగ్-2లో భాగంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలలో భాగంగా మ ఒక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి నగర మేయర్‌మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యతో కలసి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేయర్ మహ్మద్ వసీం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణకు సహకరించాలని సూచించారు. పారిశుద్ధ్య సమస్య పరిష్కారం ఒక్క కార్పోరేషన్ వల్ల మాత్రమే సాధ్యం కాదని ప్రతి ఒక్కరూ మన ఇల్లు ఎలాగో అదే విధంగా మన వీధిని మన పట్టణాన్ని భావించినప్పుడు సాధ్యమవుతుందని సూచించారు. ఇప్పటికే నివారణకు నగర ప్రజలు కొంతవరకు సహకరిస్తున్నారని ఇదే స్ఫూర్తితో పారిశుద్ధ్య మెరుగుకు సహకరిస్తే స్వచ్ఛ అనంతగా నగరాన్ని తీర్చిదిద్దుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పోరేట్లు శ్రీనివాసులు, మునిశేఖర్, ఈఈ సూర్యనారాయణ, డీఈలు, ద్రాక్షాయణి, రాంప్రసాద్‌రెడ్డి, ప్రసన్న లక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్యారెంటీడ్ పెన్షన్‌కు గ్యారెంటీ ఉందా..?

- ఎపి స్టేట్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్

నిరసన తెలిజేస్తున్న నల్లపల్లి విజయ్‌భాస్కర్, నేతలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

గ్యారెంటీడ్‌పెన్షన్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని సోమవారం టీచర్స్ చేస్తున్న ఛలో కలెక్టరేట్ పోరాటానికి ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులునల్లపల్లి విజయ్‌భాస్కర్ అనంతపురంలో మద్దతు పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ను రద్దు చేసి పాతపెన్షన్‌ను అమలు చేయాలని ఉద్యోగులంతా పోరాటం చేస్తుంటే ప్రభుత్వం మోసపూరితంగా గ్యారెంటీడ్ పెన్షన్ బిల్లును కేబినెట్ సమావేశంలో ఆమోదించడం సరైంది కాదని విమర్శించారు. గ్యారెంటీడ్ పెన్షన్‌లోని అంశాలను బహిర్గతం చేయకుండా బిల్లును ఎలా ఆమోదిస్తారని ప్రశ్నించారు. గ్యారెంటీడ్ పెన్షన్‌కు గ్యారెంటీ లేదని అన్నారు. 5 సంవత్సరాలు ఉండే ఎమ్మెల్యే, ఎంపిలకు పెన్షన్ ఇస్తూ 35 సంవత్సరాలు ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఉద్యోగులకు పెన్షన్ ఎలా తీసేస్తారని అన్నారు. టీచర్ల సంఘాలు కలిసికట్టుగా ఉద్యమం చేయడం అభినందనీయం అన్నారు. ఓట్ ఫర్ ఓపి ఎస్ అనే నినాదం ఉపాధ్యాయులు, ఉద్యోగులందరిలో రావాలని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఓట్ ఫర్‌ఓపిఎస్ నినాదం బాగా పనిచేసిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో పాత పెన్షన్ బిల్లును ప్రవేశ పెట్టి ఉద్యోగులందరికీ పాత పెన్షన్ పునరుద్ధరించాలని అన్నారు. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం తప్ప ఏ ఇతర ప్రత్యామ్నాయం అవసరం లేదని స్పష్టం చేశారు.

సిపిఎస్, జిపిఎస్ అంతం ఫ్యాప్టో పంతం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డా.గేయాండ్

రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు సిపిఎస్, జిపిఎస్‌ల రద్దు కొరకు జిల్లా ఫ్యాప్టో పిలుపు మేరకు ఛలో కలెక్టర్ కార్యక్రమంను ఫ్యాప్టో, ఎపిసిపిఎస్ఈఎ, ఫోర్టో సంఘాలు దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎస్.సిరాజుద్దీన్ అధ్యక్షత వహించారు. సిపిఎస్, జిపిఎస్‌ను రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదని, ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ఒపిఎస్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెక్రెటరీ జనరల్ లింగమూర్తి మాట్లాడుతూ.. సిపిఎస్, జిపిఎస్‌ను మాని వేసి ఒపిఎస్‌ను అమలు చయాలన్నారు. సిపిఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి రామన్న మాట్లాడుతూ.. ఓపిఎస్‌ను అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున కలిసి కట్టుగా ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఫోర్టో రాష్ట్ర నాయకులు కరణం హరికృష్ణ మాట్లాడుతూ.. పెన్షన్‌ప్రభుత్వం ఇచ్చే బిక్షకాదు ఉద్యోగుల హక్కు అని ప్రభుత్వం ఓపిఎస్ అమలు చేయాలన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ మాట్లాడుతూ.. కేబినెట్‌లో జిపిఎస్‌ను అమలు చేస్తామని తెలపడం దాని అమలుకు ఉద్యోగ సంఘాలను సంప్రదించకుండా నిర్ణయము తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకుడు నరసింహులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేయదలచిన జిపిఎస్‌ను రద్దు ఓపిఎస్‌ను అమలు చేయాలన్నారు. కో చైర్మన్ పురుషోత్తం, డిప్యూటీ సెక్రెటరీలు గోవిందరాజులు, ఎన్.రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ.. సిపిఎస్, జిపిఎస్‌ను అమలు చేయడం వల్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులు, తీవ్రంగా నష్టపోతారని ఓపిఎస్‌ను అమలు చేయాలని లేని పక్షంలో ప్రభుత్వానికి భవిష్యత్‌లో గుణపాఠం చెప్పక తప్పదు అని హెచ్చరించారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ గౌతమిరెడ్డికి మెమోరాండం ఇచ్చి ప్రభుత్వానికి పంపాలని ప్రాతినిధ్ యం చేయడం జరిగింది. మెమోరాండం ఇచ్చిన వారిలో ఫ్యాప్టో చైర్మన్ ఎస్.సిరాజుద్దీన్, సెక్రెటరీ జనరల్ లింగమూర్తి, సిపిఎస్ జిల్లా అధ్యక్షులు రాముడు, ఫ్యాప్టో రాష్ట్ర నాయకుడు కరణం హరికృస్ణ, జిల్లా అధ్యక్షులు లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణరెడ్డి, ఫ్యాప్టో కో చైర్మన్ పురుషోత్తం, డిప్యూటీ సెక్రెటరీ జనరల్‌లు గోవిందరాజులు, రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆర్థిక కార్యదర్శి గోపాల్‌రెడ్డి, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు జి.సూర్యుడు, రాష్ట్ర నాయకుడు ఎస్.రామాంజినేయులు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్షులు లింగమయ్య, జిల్లా నాయకులు నాగేంద్ర, ఫ్యాప్టో సభ్యులు మూర్తి, తదితరులు, పిటి, పిడి అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ ఛలో కలెక్టర్ కార్యాలయ కార్యక్రమానికి వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున 2వేల మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని నిరసన తెలియజేయడం జరిగింది.

ఎస్.నాగజ్యోతిని సన్మానించిన అధికారులు

ఎస్.నాగజ్యోతిని సన్మానిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్, సెప్టెంబర్25 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి గ్రామ పంచాయితీలో పనిచేసే కార్మికురాలు ఎస్.నాగజ్యోతి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ క్లాస్ మిత్రగా ఎంపిక కావడంతో స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్, కమిషనర్ పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి కార్యాలయంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం కింద వారు సన్మానించారు.

కబ్జాదారుల నుంచి తమ భూమిని కాపాడండి

- మా భూమి అక్రమంగా ఇతరుల పేర్లు మీద చేసిన అప్పటి విఆర్‌ఓ విజయభాస్కర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి,
- తహశీల్దార్‌ను కోరిన చిన్నకుంట లంబాడిలు.

కబ్జాదారుల నుంచి తమ భూమిని కాపాడాలని తహశీలల్దార్‌కు స్పందనలో అర్జీ అందిస్తున్న లంబాడీలు

అనంతపురం రూరల్, సెప్టెంబర్25 ప్రభాతవార్త

లంబాడీలు ఏర్పాటు చేసుకున్న సున్నపు బట్టీలు

అనంత రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామ పొలం సర్వే నెంబర్ 296..1, 296..2, 297..2లో 4 ఎకరాల 20 సెంట్లు గల మా భూమిని చిన్నకుంట గ్రామానికి చెందిన కొంతమంది కబ్జాదారులు దొంగ పాసు బుక్కులు తీసుకుని ఆక్రమించుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారని వారి నుంచి మా భూమిని కాపాడాలని చిన్నకుంటకు చెందిన లంబాడి 50 కుటుంబాలు స్పందనలో తహశీల్దార్ శ్రీధరమూర్తికి అర్జీ అందజేసి కోరారు. ఈ సందర్భంగా వారు విలేఖర్లతో మాట్లాడుతూ ఇటుకలపల్లి పంచాయితీ చిన్నకుంటలో గత 40 సంవత్సరాలుగా లంబాడీలమైన మేము సున్నపు బట్టీలు నిర్మాణ పనులు చేసుకుంటు జీవనం సాగించడం జరుగుతుందని కాని మేము సున్నపు బట్టీలు నిర్వహించుకునే భూమిని అప్పటీ విఆర్‌ఓగా పని చేసి, ఇప్పుడు ఇన్‌చార్జ్ ఆర్‌ఐగా పనిచేసునతన్న విజయభాస్కర్‌రెడ్డి కొంతమంది భూకబ్జాదారులకు వారి పేరు మీద పట్టా పాసు బుక్కులు ఇవ్వడం జరిగిందని కొంతమంది భూ కబ్జాదారులు కొన్ని రోజులు క్రితం జెసిబిలు తీసుకుని మా సున్నపు బట్టీలు తొలగించడానికి రావడంతో మేము వాటీ అడ్డుకుని మా భూమిలోని సున్నపు బట్టీలను తొలగించడానికి మీరు ఎవరు అన్నీ నిలదీయడం

04ATP13_04ATP13.qxd 25-09-2023 PM 10:45 Page 1

పెనుకొండ సిఐపై ఎస్‌పికి ఫిర్యాదు

ఎస్‌పి మాధవ రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న బాధితులు

పుట్టపర్తి, సెప్టెంరబ్ 25, ప్రభాతవార్త

బాధిత ప్రజల్ని రక్షించాల్సిన రక్షక భటుడే ఇబ్బందులకు గురి చేస్తున్నాడు అంటూ జిల్లా పోలీస్ అధికారికి ఫిర్యాదు చేసిన ఘటన శ్రీసత్య సాయిజిల్లాలో చోటు చేసుకుంది. సోమవారం పుట్టపర్తి ఎస్‌పి కార్యాలయం నందు జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 42 మంది బాధితులు ఎస్‌పి ఎస్.వి. మాధవ రెడ్డికి ఫిర్యాదులు అందజేశారు. పెనుకొండ సిఐ కరుణాకర్ తమను విపరీతంగా వేధిస్తున్నాడంటూ ఆయనపై ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం, రొద్దం మండలం పెదకోడిపల్లి గ్రామానికి చెందిన పలువురు, అదే మండలం చారుపల్లికి చెందిన మరికొందరు ఎస్‌పికి తమసమస్యలను విన్నవించి న్యాయం చేయాలని కోరారు. కోడిపల్లి గ్రామానికి చెందిన బాధితులు అనిత, నాగరత్నమ్మ, చిట్టి, అపర్ణ, నరసింహులు సిఐ కరుణాకర్ మతను వేధిస్తున్నాడంటూ ఎస్‌పికి లఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఇతరులతో తమ అన్యాయం జరిగిందని కరుణకర్‌ను ఆశ్రయించగా, తమపైనే జులుం ప్రదర్శిస్తూ నేను చెప్పినట్లు వినండి లేదంటే మీతాటతీస్తానని బెదిరిస్తున్నాడని ఎస్‌పి ముందు మొరపెట్టుకున్నారు. ధన దాహంతో దౌర్జన్యపరుల కొమ్ముకాస్తూ పేదలమైన తమపై సిఐ కరుణాకర్ జులుంప్రదర్శిస్తున్నాడని, బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీస్ అధికారులే తమలాంటి పేదలపై బెదిరింపులకు దిగితే తమకు దిక్కు ఎవరిని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.


పెనుకొండ సిఐ వేధిస్తున్నాడంటూ మీడియా ముందుకు వచ్చిన బాధితులు

దీనిపై ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి స్పందిస్తూ పెనుకొండ డిఎస్‌పి హుసేన్‌పీరాకు ఫోన్ చేసి ఈ సంఘటపై విచారించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. డిఎస్‌పిని కలవండని బాధితులకు సూచించారు. జరిగిన సంఘటపై విచారించి తగినచర్యలు తీసుకుంటామని ఎస్‌పి వారికి హామీ ఇచ్చారు. ఇదే రోజు సిఐ కరుణాకర్‌పై ఎస్‌పికి మరిన్న ఫిర్యాదులు అందినట్లు సమాచారం. జిల్లానలుమూలలనుండి స్పందన కార్యక్రమంలో రస్తావివాదాలు, కుటుంబ కలహాలు, అదనపుకట్నం, భర్త అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు లాంటి అనేక సమస్యలపై బాధితులు ఎస్‌పికి ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి ఎన్.విష్ణు, దిశా డిఎస్‌పి వరప్రసాద్, లీగల్ అడ్వైజర్ సాయినాథ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు వైద్యం ఆర్థిక భారం కాకూడదనే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు - డిఎల్‌డిఓ శివారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్‌డిఓ శివారెడ్డి

పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం ఆర్థిక భారం కాకూడదని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఉచితంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్, డిఎల్‌డిఓ శివారెడ్డి తెలియజేశారు. సోమవారం పుట్టపర్తి రూరల్ పరిధిలోని జగరాజుపల్లి గ్రామంలో మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు పైలెట్ ప్రాజెక్టుగా జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే పనితీరు, వైద్యశిబిరం ఏర్పాట్లను పుట్టపర్తి ఎంపిపి రమణారెడ్డి వివిధ శాఖల అధికారులతో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్షపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, ప్రతి ఇంటిని సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిని గుర్తించడంతో పాటు అవసరమైతే వారికి ఆరోగ్య శ్రీ ద్వారా అందిస్తున్న సేవల వివరాలను తెలియజేయాలన్నారు. ఎంపిపి రమణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ క్షేత్ర స్థాయిలో ప్రజలందరూ ఆరోగ్యవంతంగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిందని, ఆరోగ్య సిబ్బంది నేరుగా ప్రజల వద్దకే వెళ్ళి వారి బాగోగులు పరిశీలించాలని భావిస్తోందని అందు వల్ల ఈ కార్యక్రమంలో భాగస్వాములై ఆయా శాఖల అధికారులు సిబ్బంది అంకిత భావంతో పని చేయాలని కోరారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమం ద్వాఆర ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో

ఇంటింటికి వెళ్ళి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

సమిష్టికృషితో వైద్యశిబిరాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం జగరాజుపల్లిలో జరుగుతున్న ఇంటింటి ఆరోగ్య సర్వేలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి టోకెన్లను పంపిణీ చేశారు. అలాగే వైద్యశిబిరంలో ఏర్పాటు చేస్తున్న ఓపి విభాగాలు, కంటివెలుగు శిబిరం తదితర వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శుభదాస్, ఎంపిడిఓ అశోక్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.సెల్వియా, మెడికల్ ఆఫీసర్ నాగరాజునాయక్, డిఐఓ డా.కృష్ణయ్య, జిల్లా ప్రజా ఆరోగ్య అధికారి వీరమ్మ, పంచాయతీ కార్యదర్శి గోపాల్ రెడ్డి, సచివాలయ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇరు కార్యాలయాల అధికారులకు ప్రతిష్టగా మారుతున్న సులబ్‌కాంప్లెక్స్

- ఇటు రోగులకు, అటు వైద్యంకు తీవ్ర భంగకరం - వైద్యాధికారి డాక్టర్ హరిప్రసాద్

- ఎట్టి పరిస్థితులలోను నిర్మాణంతో ఏర్పాటుకు ప్రాధాన్యం - మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున

- మరో ప్రాంతంలో నిర్మాణం చేపట్టాలంటూ ప్రజల డిమాండ్

గుంతకల్లు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

గుంతకల్లు ప్రభుత్వాసుపత్రి ప్రహరిగోడకు ఆనుకుని సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులను విరమించాలని, ఇటు రోగగ్రస్తులకు, అటు వైద్యంకు క్షేమదాయకం కాదని, ఆరోగ్య క్షేమంకు తీవ్ర భంగకరంగా ఉంటున్న సత్యాన్ని గుర్తించాలని గుంతకల్లు పురపాలక సంఘం కార్యాలయం అధికారులకు, పాలకులకు కోరుతూ గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యసిబ్బందితో పాటు వైద్యాధికారులు డిమాండ్ చేశారు. సోమవారం వారు సదరు సులబ్ కాంప్లెక్స్ నిరా ్మణంపై నిరసన వ్యక్తం చేస్తూ మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున సంభాషణ తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల అటు పురపాలక సంఘం, ఇటు ఆసుపత్రి సిబ్బందికి అంతే భాధ్యత ఉంటుందన్న సత్యాన్ని గుర్తించకుండా సాటి ప్రభుత్వ ఉద్యోగిగా స్థాయిని విస్మరిస్తూ మున్సిపల్ కమీషనర్ తమ పట్ల దురుసు ప్రవర్తన తీరులో ఓ నియంతగా మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి..., నేను మాత్రం ఇక్కడనే సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం తథ్యమని ప్రజల సమక్షంలో మాట్లాడిన తీరు భాధాకరంగా ఉందన్నారు. పట్టణంలో ప్రజల సౌకర్యార్థం సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం అనివార్యమని, కాని తమ ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరిగోడకు ఆనుకుని, అందులోను పురుటిపిల్లలకు, తల్లులకు సంబందించి వైధ్యసేవలలో భాగంగా ఆరోగ్య పరీక్షల నిర్వహణతో పాటు వ్యాక్సిన్ అందించే ప్రక్రియ సమీపంలో కొనసాగుతున్న విషయంతో పాటు పలు ల్యాబ్ పరీక్షల నిర్వహణకు అక్కడనే ఉందని, రోగగ్రస్తులకు అనారోగ్య సమస్యలు నయం కావడంకు వైధ్యసేవలను అందించాలన్నా తమ సిబ్బంది విధులకు కష్టతరంగా ఉంటుందన్న విషయాన్ని పూసగుచ్చినట్లు కమీషనర్ ముందు ఎంత చెప్పినా ఆయన మాత్రం గుర్తించకుండా తన పంతం నెగ్గించుకోవాలనే కాంక్షగా విధినిర్వహణ భాధ్యతల నిర్వహణ భాధ్యతారాహిత్యంకు నిదర్శనంగా ఆయన చర్యలు ఉండటం సరికాదన్నారు. తన పురపాలక సంఘం అభివృద్ధినే కాంక్షిస్తూ ఆదాయంకు ప్రాధాన్యత నివ్వడం సరికాదని, మరో ప్రభుత్వ కార్యాలయంగా ప్రజల ఆరోగ్య నిధిగా ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి అభివృద్ధికి సహకరించకుండా ఓ నియంతలా వ్యవహరిస్తూ తమ పట్ల అధికార దురి ్వనియోగం తీరులో ప్రజల సమక్ష్యంలో నిలదీస్తున్న ఆయన తీరు గర్హనీయంగా ఉందన్నారు. ఏదిఏమైనా ప్రజల ఆరోగ్యాల క్షేమంను గుర్తించాలని, తక్షణం సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులను స్థానికంగా నిలుపుదల చర్యలతో మరో ప్రాంతంకు తరలించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆయన నియంత ధోరణిలో పనులను చేపడితే తాము జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

ప్రస్తుతం స్థానికంగా ఉన్న రెవెన్యూ డివిజన్ కేంద్ర కార్యాలయంలోని ఆర్‌డిఓకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేస్తున్నామని, ఆయన పర్యవేక్షించిన తదుపరి జిల్లా కేంద్రం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కాగా మధ్యాహ్నం ఆర్‌డిఓ అధికారితో పాటు మున్సిపల్ కమీషనర్ సదరు సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులను జరుగుతున్న ప్రాంతంకు చేరుకోవడం, వారిరువురి మధ్య సంభాషణలతో పనులు అలాగే నిర్వహించడం పట్ల తమకు న్యాయం దొరకదు అన్న తీరులో స్థానికులు గుసగుసలాడుకోవడం గమనార్హం. ఇదిలా ఉండగా సదరు మున్సిపల్ కమీషనర్ తన అధికారంను అడ్డుపెట్టుకుని స్థానికంగా అక్కడ చిరువ్యాపారులుగా జీవనం సాగిస్తున్న వారి పట్ల అధికార జులుం ప్రదర్శనతో బెదిరింపు తీరులో మీరు అడ్డుకుంటే మాత్రం ఈ ప్రాంతం నుండి ఖాళీ చేయాల్సి ఉంటుందని హెచ్చరి ంచినట్లు తన నిర్ణయం పట్ల ప్రతిష్టగా తీసుకున్నట్లు స్థానికంగా ప్రజలు పేర్కొంటుండటం విశేషం. సదరు ప్రాంతంలో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణంతో దాని నిర్వహణ పట్ల రాబోవు రోజుల్లో ఇబ్బందికరంగా ఉంటుందని, అక్కడ దుర్వాసన రావడం వంటివి చోటుచేసుకుంటే ప్రధాన రహదారి కావడంలో ప్రజలు స్థానికంగా ముక్కులు మూసుకుంటూ సంచరించాల్సిన దుస్థితిని కల్పించిన తీరుందన్న సత్యాన్ని జిల్లా ఉన్నతాధికారులు గుర్తించి మున్సిపల్ కమీషనర్‌కు మరో ప్రాంతంలో నిర్మాణ నిర్వహణ చేపట్టాలని పట్టణ ప్రజలుతో పాటు పలు ప్రజా సంఘాల శ్రేణులు డిమాండ్ చేస్తున్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా జలదీక్ష చేపట్టిన మాజీ మంత్రి పల్లె

జలదీక్షలో పాల్గొన్న మాజీమంత్రి పల్లె రాఘునాథ్ రెడ్డి, తెదేపా నాయకులు

పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరశిస్తూ కోవెలగుట్టపల్లి సీమపంలోని చిత్రావతి నదిలో మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు నాయకులు జలదీక్ష చేపట్టారు. సోమవారం చిత్రావతి నదిలో ఈ దీక్ష చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా పేరు ఉన్న చంద్రబాబును అక్రమంగా వైసిపి ప్రభుత్వం అరెస్ట్ చేయడం దారణమన్నారు. అక్రమ కేసులతో బాబు నిజాయితీని అడ్డుకోలేరన్నారు. జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటున్నామని, ఇప్పటికైనా అక్రమ కేసుల నుండి ప్రభుత్వం బాబాను విడుదల చేస్తే తప ్ప తమ ఆందోళనలు ఆగవన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సామకోటి ఆదినారాయణ, బొమ్మయ్య, మైలే శంకర్, రూరల్ కన్వీనర్ విజయ్‌కుమార్, ఉమాపతి, నాగేంద్ర ప్రసాద్, కౌన్సిలర్‌రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, నాగేంద్ర, నారాయణ, నరేష్, ఆంజనేయులు, కేశవ తదితరులు పాల్గొన్నారు.

నాలుగోసారి వరుసగా టిటి రాష్ట్ర ఛాంపియన్‌గా శ్రీశాన్వి

నాలుగోసారి వరుసగా టిటి రాష్ట్ర ఛాంపియన్‌గా నిలిచిన శ్రీశాన్వి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి టేబుల్‌టెన్నిస్ పోటీలలో హైదరాబాద్‌పబ్లిక్ స్కూల్‌కిచెందిన శ్రీశాన్వి వరుసగా నాలుగోసారి అండర్ 13 విభాగంలో ప్రథమస్థానం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే అండర్-15 విభాగంలో రాష్ట్ర ద్వితీయ స్థానం సాధించడం గమనార్హం. రాజమండ్రికి చెందిన తాణ్యతో 3:0తో గెలవడం జరిగింది. విజయం సాధించిన శ్రీ శాన్విని జిఎం రామసుబ్బారెడ్డి, సిఇఓ ప్రతాప్‌రెడ్డి, ఎజిఎం శంకర్‌నారాయణ, ప్రిన్సిపాల్ భాను, అధ్యాపక అధ్యాపకేతర బృందం అభినందించారు.

ఆందోళనలతో అట్టుడికిన కలెక్టరేట్

కలెక్టరేట్ ఎదుట ఆందోళనలు చేస్తున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

వివిధ పజ్రా సంఘాలు మరియు పజ్రలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టరేట్ ముందు ఆందోళనలుచేపట్టారు. సోమవారం స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాలు, ఎంఆర్‌పిఎస్‌నాయకులు, వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల ఆందోళనలతో కలెక్టరేట్ అట్టుడికింది. ఉపాధ్యాయ సంఘాలు పాత పెన్షన్ విధానం అమలుపరచాలని డిమాండ్ చేస్తూ గణేష్ సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. అయితే పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని కలెక్టరేట్ వరకు రానివ్వకుండా అడ్డుకున్నారు. అక్కడి నుండి ఐదు మందిని మాత్రమే పోలీసులు అనుమతించగా, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. మరో వైపు మాదిగలకు ఎస్‌సి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీతో కలెక్టరేట్ చేరుకున్నారు. జాతీయ రహదారి కోసం అధికారులు తాము అప్పు చేసి నిర్మించుకున్న గృహాలను తొలగించడానికి ప్రయత్నిస్తున్నారని, గోరంట్ల మండలం బుల్లి గ్రామానికి చెందిన దళితులు కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 50 గృహాలు ఒకొక్కక్కటి 10 లక్షలతో నిర్మించుకున్నామని తమకున్యాయం చేయాలని వారు కలెక్టర్‌నుకోరారు. వీరితో పాటు పది మంది బిసిలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే పలు మండలాల నుండి వివిధ సమస్యలపై ప్రజలు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. కలెక్టరేట్ గేటు ముందు భారీగా పోలీసులు మొహరించి ఆందోళనకారులను అదుపుచేశారు.

చంద్రబాబు విడుదల కావాలంటూ బికె ఆధ్వర్యంలో పాదయాత్ర

మొదటి పేజి తరువాయి.. దేవాలయంలో కొబ్బరి కాయలు కొట్టి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బికె.మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా దేశ వ్యాప్తంగా ఉన్న నాయకులు చంద్రబాబుకు సంఘీభావం తెలుపుతున్నారంటే ఆయన నిజాయితీ నిబద్ధత ఈ రాష్ట్రప్రభుత్వానికి అర్థ: రావడం లేదన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా మన దేశంలోనే కాకుండా ఇతర దేశంలో కూడా బాబుని వెంటనే విడుదల చేయాలని ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం గమనార్హం అన్నారు. అయితే చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు నిలవవని మరో ఆరు నెలల్లో జరిగే శాసనసభ ఎన్నికల్లో వైకాపా పార్టీని ప్రజలు బంగాళా ఖాతంలో కలుపుతారని పేర్కొన్నారు.

న్యాయ వ్యవస్థపై తమ అధినేత చంద్రబాబుకు, తమ పార్టీ వారికి, తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని, కడిగిన ముత్యంలా త్వరలోనే తమ అధినేత చంద్రబాబు బయటికి రావడం తథ్యమన్నారు. దివాలా పరిస్థితుల్లో ఉన్న ప్రస్తుత ఆంధ్రరాష్ట్రానికి చంద్రబాబు సేవలు ఎంతో అవసరమని, రాష్ట్ర అభివృద్ధి ఆయనతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాదయాత్రలో సైకో పాలన పోవాలి, బాబు రావాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. ఇప్పటికైనా ఆ దేవదేవుడు జగన్‌మోహన్‌రెడ్డి కళ్లు తెరిపించి మంచి బుద్ధి ప్రసాదించాలని భఘవంతున్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఏది ఏమైనా 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని ఆ దిశలో రాష్ట్ర ప్రజలు ఇప్పటికే సమాయత్తం అయ్యారని జగన్‌కు బైబై కొట్టి బాబుకు జైజైలు కొడతారన్నారు.

రాష్ట్ర ప్రజల సమస్యలన్నీ మరో ఐదారు నెలల్లో తీరుతాయన్నారు. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంతకు పదిరెట్లు వైకాపా ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలను బయట పెట్టి చట్టం ముందు దోషులను నిలబెట్టడం తథ్యమని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దలింగప్ప, నాయకులు సంజీవరెడ్డి, తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తిలతోపాటు పలువురు నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

కేటాయించిన లక్ష ్యం మేరకు ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్ నుండి సోమవారం హౌసింగ్, జగనన్న ఆరోగ్య సురక్ష, రెవెన్యూ విద్య, వ్యవసాయం, ఈ క్రాప్ బుకింగ్, ఉపాధి హామి, స్వచ్ఛత హి సేవ, జగనన్నకు చెబుదాం, స్పందన తదితర అంశాలపై నియోజకవర్గం మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు-పేదందరికి ఇళ్లు కింద లేఅవుట్‌లో బిఎల్ పైస్థాయికి సంబంధించి ప్రతి ఇంటిని డిసెంబర్ 31నాటికి పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మ్యాజిక్ సోక్ పిట్స్‌కు సంబంధించి బుక్కరాయసముద్రం, అనంతపురం రూరల్, రాప్తాడు, ఉరవకొండ, ఆత్మకూరు, వజ్రకరూరు, విడపనకల్లు, బెలుగుప్ప, తదితర 10 మండలాల ప్రత్యేక అధికారులు మండలాలను సందర్శించి పురోగతిని తీసుకరావాలని ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతో ముఖ్యమైందని ఈ కార్యక్రమం కింద 16వతేదీ నుండి 24వతేదీ వరకు వాలంటీర్లు, ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు ఇంటింటి క్యాంపైన్ చేపట్టడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీయాడ్ డౌన్‌లోడ్‌లు ఎన్ని చేస్తున్నారు, క్యాంపుల కోసం స్పెషలిస్టు డాక్టర్ల మ్యాపింగ్ జరిగిందా లేదా అనేది పరిశీలించాలన్నారు. క్యాంపులు సక్రమంగా నిర్వహించేందుకు ఎంపిడిఒలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు సిద్దంగా వుండాలన్నారు. అన్ని ముఖ్యమైన ప్రదేశాల నుండి చెత్త తొలగించడం, గ్రామాల్లో వ్యర్థాలు వేయు ప్రాంతాల్లో శుభ్రం చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఒ ప్రశాంత్‌కుమార్, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజారావు, పశుసంవర్ధకశాఖ జెడి సుబ్రమణ్యం, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, డిటిడబ్ల్యుఒ అన్నాదొర, డిఎల్‌డిఒ ఓబులమ్మ, మెప్మా పిడి విజయలక్ష్మి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఈబి.దేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాష, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, పబ్లిక్‌హెల్త్ ఈఈ సతీష్‌రెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం టౌన్‌కు ఇద్దరు అధ్యక్షులు

- వైసిపి కొత్త ప్రయోగం - లేపాక్షి, చిలమత్తూరుకు పాత వారే

సిపిసి సాదిక్, వాల్మీకి బెల్లం నరేష్

హిందూపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

అధికార వైసిపి కమిటీల అధ్యక్ష పోస్టులకు తీవ్ర డిమాండ్ వున ్న నేపథ్యంలో హిందూపురం సహా సత్యసాయి జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో పట్టణ, మండలాల కమిటీలకు కొత్త అధ్యక్షులను సోమవారం నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. మొట్టమొదటిసారి హిందూపురం పట్టణాన్ని రెండు క్లస్టర్లుగా విభజించి ఇద్దరు అధ్యక్షులను నియమించారు. పట్టణ క్లస్టర్-1 అధ్యక్షునిగా సీనియర్ నాయకులు సిపిసి సాదిక్ నియమితులయ్యారు. కాగా క్లస్టర్-2 అధ్యక్షునిగా వాల్మీకి బెల్లం నరేష్‌ను ఎంపిక చేశారు. పట్టణంలో రెండు బలమైన సామాజిక వర్గాలకు చెందిన వారికి పార్టీలో సమున్నత స్థానం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈ నియామకం చేసినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. వీరిద్దరికి పట్టణంలోని 38 మున్సిపల్ వార్డులను విభజించి కేటాయించారు. అదేవిధంగా లేపాక్షి, చిలమత్తూరు మండలాలకు కన్వీనర్లుగా వున్న నారాయణస్వామి, ప్రభాకర్‌రెడ్డిలను కొనసాగించారు. చిలమత్తూరు మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డిని తొలగించి కొత్తవారిని నియమించాలని పార్టీ ముఖ్యనాయకులు కేడర్‌లో తీవ్ర డిమాండ్ వున్నప్పటికి పలు కారణాల రీత్యా అతనినే కొనసాగించినట్లు తెలిసింది. కాగా హిందూపురంలో రూరల్ మండలం పార్టీ అధ్యక్షుని నియామకం ఇంకా ప్రకటించాల్సి వుంది.

నిమజ్జనం వేడుకల్లో అపశృతి

- పోలీసుల లాఠీచార్జ్

సోమవారం నిమజ్జనం చేస్తున్న గణనాథుడు

హిందూపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

పట్టణంలో అత్యంత వైభవంగా జరిగిన గణేష్ నిమజ్జనోత్సవ వేడుకల్లో ఆదివారం అర్ధరాత్రి అపశృతి చోటు చేసుకుంది. స్థానిక ఆర్టీసి కాలనీలో నెలకొల్పిన గణేష్ విగ్రహం ఊరేగింపుగా దాదాపు అర్ధరాత్రి సమయంలో వస్తుండగా వేడుకల్లో భాగంగా రోడ్డుపై బాణసంచా పేల్చేందుకు ప్రయత్నించగా సమీపంలో ఓ సామాజిక వర్గానికి చెందిన ప్రార్థన మందిరం వద్ద అప్పటికే గుమికూడిన కొందరు దీనిని అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వాదం జరిగింది. అర్ధరాత్రి సమయంలో మందిరాల్లో ఎలాంటి ప్రార్థనలు వుండవు, కావునా రోడ్లపై బాణసంచా పేల్చితే తప్పేంటని ఉత్సవ కమిటీ ప్రతినిధులు స్పష్టం చేశారు. వివాదం ముదురుతుండడంతో పోలీసులు లాఠీచార్జ్ చేసి చెదరగొట్టారు. తమ తప్పేమి లేకున్నా పోలీసులు లాఠీచార్జ్ చేశారని హిందూ అనుబంధ సంఘాలు, భారతీయ జనతాపార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా వుండగా అంబేద్కర్ సరి ్కల్‌లో బాపూజీనగర్, ముక్కిడిపేట ప్రాంతాల ఉత్సవ కమిటీ వారి మధ్య ఘర్షణ జరిగినట్లు తెలిసింది. మరోవైపు నిమజ్జనం కార్యక్రమం సోమవారం కూడా రాత్రి వరకు కొనసాగింది. చివరగా ఎవరు విగ్రహాన్ని కోనేటిలో నిమజ్జనం చేయాలన్న విషయంపై ఐదు ఉత్సవ కమిటీల మధ్య ఉదయం నుండి సాయంత్రం వరకు ఎడతెగని ఉత్కంఠ చర్చలు జరి